




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

సోమవారం,
మే 11, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## తెలంగాణపై

“అబ్‌కే బార్ తెలంగాణ” నినాదంతో పరేడ్‌గ్రౌండ్స్‌లో గర్జన

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై
విరుచుకుపడ్డ ప్రధాని.. “మార్పు కోసం తెలంగాణ సిద్ధం”

మావోయిస్టుల అంశం నుంచి కుటుంబ రాజకీయాల దాకా విమర్శలు

# కమలదళం కన్ను



బెంగాల్ విజయోత్సాహంతో మోదీ దూకుడు

హైదరాబాద్, మే 10: పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన చారిత్రక విజయోత్సాహాన్ని తెలంగాణ రాజకీయ వేదికపైకి తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ.. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కమలదళం అధికారంలోకి రావడం ఖాయమనే ధీమా వ్యక్తం చేశారు. “అబ్‌కే బార్ తెలంగాణ” నినాదంతో ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన మోదీ.. కుటుంబ రాజకీయాలు, అవినీతి, హామీల అమలులో వైఫల్యాల వల్ల ప్రజలు విసిగిపోయారని, ఇప్పుడు తెలంగాణలో మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. “నా ప్రియమైన తెలంగాణ ప్రజలారా...” అంటూ తెలుగు పలకరింపుతో ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని.. రాష్ట్రంలో బీజేపీకి అనుకూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ అభివృద్ధి, సుపరిపాలనకు ప్రజలు మద్దతు ఇస్తున్నారని, అదే తరహాలో తెలంగాణలో కూడా రాజకీయ మార్పు దిశగా ప్రజాభిప్రాయం మారుతోందని చెప్పారు. బీజేపీకి దేశవ్యాప్తంగా కేవలం రెండు లోక్‌సభ స్థానాలు ఉన్న రోజుల్లోనే తెలంగాణ ప్రజలు పార్టీకి అండగా నిలిచారని గుర్తుచేసిన మోదీ.. ఆ కారణంగా రాష్ట్రానికి పార్టీ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో ఈ బలం మరింత పెరిగి అధికారానికి దారి తీస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం కేవలం రాజకీయ గెలుపు కాదని, కుటుంబ పాలన, నియంతృత్వ రాజకీయాలపై ప్రజలు ఇచ్చిన తీర్పని మోదీ పేర్కొన్నారు. అక్కడ జరిగిన మార్పు దేశ రాజకీయాల్లో కొత్త దిశను సూచిస్తోందన్నారు. “బెంగాల్‌లో ఓడింది పార్టీ కాదు.. ఒక రాజకీయ సంస్కృతి” అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌పై ఘాటు దాడి చేసిన ప్రధాని.. ఆ పార్టీ దేశవ్యాప్తంగా విభజన రాజకీయాలకు కేంద్రబిందువుగా మారిందని ఆరోపించారు. ముస్లిం లీగ్ భావజాలం, మావోయిస్టు



సిద్ధాంతాలను ప్రోత్సహించే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్‌ను “ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్”గా అభివర్ణిస్తున్నారని ఎద్దేవా చేశారు. మావోయిస్టు సమస్యపై కూడా మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎన్నో దశాబ్దాలుగా నక్సలిజం కారణంగా అభివృద్ధి అడ్డంకులు ఎదురయ్యాయని, తెలంగాణ కూడా దీని ప్రభావాన్ని తీవ్రంగా అనుభవించిందన్నారు. కాంగ్రెస్, వామపక్షాల రాజకీయ వైఖరే మావోయిస్టులకు బలం చేకూర్చిందని ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కఠిన చర్యలతో దేశాన్ని మావోయిస్టు ప్రభావం నుంచి విముక్తి దిశగా తీసుకెళ్తోందని చెప్పారు. తెలంగాణ పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి



## తెలంగాణకు హెచ్చరిక.. 47 డిగ్రీలకు చేరనున్న ఉష్ణోగ్రతలు

తెలంగాణలో మంగళవారం నుంచి మళ్లీ పెరగనున్న ఉష్ణోగ్రతలు

తూర్పు తెలంగాణలో 47 డిగ్రీలకు చేరే అవకాశం

రాబోయే పది రోజుల పాటు పలు జిల్లాల్లో తీవ్ర వడగాల్పులు

మహబూబాబాద్ జిల్లాలో వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులు



## తిరుమలలో హెవీ రష్... కృష్ణతేజ గెస్ట్ హౌస్ వరకు క్యూలైన్లు

ఆదివారం కావడంతో తిరుమలలో భారీగా పెరిగిన భక్తుల రద్దీ

శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయం

వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండిపోయిన వైనం

శనివారం శ్రీవారిని దర్శించుకున్న 81,512 మంది భక్తులు

హుండీ ద్వారా రూ. 3.23 కోట్ల ఆదాయం

# పవన్ కళ్యాణ్ నివాసానికి ప్రధాని నరేంద్ర మోదీ

### పవన్ కళ్యాణ్ ఆరోగ్యం
### ఆరా తీసిన ప్రధాని -- ఆత్మీయతకు కృతజ్ఞతలు

హైదరాబాద్, మే 11 : జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి విచ్చేసిన భారత ప్రధాని నరేంద్ర మోదీకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హృదయపూర్వక స్వాగతం పలికారు. తన భార్య అన్నా కొనిదెల, పిల్లలతో కలిసి ప్రధానికి ఆతిథ్యం ఇచ్చారు. తన ఆరోగ్యం గురించి వ్యక్తిగతంగా విచారించేందుకు ప్రధాని ఇంటికి రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని పవన్ కళ్యాణ్ తెలిపారు. అత్యంత వ్యస్తత మధ్య కూడా సమయం కేటాయించి పరామర్శించడం మోదీ మానవీయతకు నిదర్శనమని అన్నారు. ఏప్రిల్ 19న శస్త్రచికిత్స అనంతరం ప్రధాని ఫోన్ ద్వారా ఆరోగ్యంపై ఆరా తీశారని, ఆ సమయంలో ఇచ్చిన ధైర్యం ఎంతో బలాన్నిచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కోలుకుంటున్న సమయంలో స్వయంగా ఇంటికి విచ్చేసి పరామర్శించడం మరింత ఆత్మీయతను తెలియజేస్తోందన్నారు. ప్రతి వ్యక్తిని కుటుంబ సభ్యుల్లా భావిస్తూ వారి శ్రేయస్సును ముందుగా ఉంచే నాయకత్వం మోదీ ప్రత్యేకత అని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. దేశ బాధ్యతల మధ్య కూడా వ్యక్తిగత అనుబంధాన్ని కొనసాగించడం ఆయన గొప్పతనమని



చెప్పారు. ప్రధాని ఆశీర్వాదాలు, మార్గదర్శకత్వం తనకు ఎప్పటికీ ప్రత్యేకమని, ఈ స్మరణీయ సందర్శనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# మోదీకి వెంకటగిరి జామ్దానీ శ్రీవారి చిత్రం

### హైదరాబాద్ పర్యటనలో ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు ఆతిథ్యం

### వెంకటగిరి జామ్దానీ నేతతో
### నేసిన శ్రీవారి చిత్రాన్ని బహూకరించిన సీఎం కుటుంబం

### మంత్రి నారా లోకేష్‌ను ఆప్యాయంగా పలకరించిన ప్రధాని

హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబం అరుదైన, ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి తమ కుటుంబం తరఫున ఒక విశిష్టమైన బహుమతిని అందించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కళావైభవానికి ప్రతీకగా నిలిచే వెంకటగిరి జామ్దానీ నేతతో ప్రత్యేకంగా రూపొందించిన శ్రీవారి చిత్రపటాన్ని కానుకగా సమర్పించారు. తిరుమల శ్రీవారిని కీర్తించే శ్లోకంతో పాటు నేసిన ఈ చిత్రపటం రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంపదకు అద్దం పట్టేలా ఉంది. తమ ఇంటికి వచ్చిన విశిష్ట అతిథికి ఏపీ సంప్రదాయాన్ని ప్రతిబింబించే కానుకను అందించి చంద్రబాబు కుటుంబం తమ గౌరవాన్ని చాటుకుంది. తన అధికారిక పర్యటనలో భాగంగా హైదరాబాద్ వచ్చిన ప్రధాని మోదీ, తన బిజీ షెడ్యూల్‌లోనూ చంద్రబాబు కుటుంబానికి ప్రత్యేకంగా గంటకు పైగా సమయం కేటాయించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా వారికి ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ వంటకాలతో తేనీటి విందు ఇచ్చారు. ఈ భేటీలో ప్రధాని మోదీ, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను ఆప్యాయంగా పలకరించారు. వారి మధ్య ఉన్న సాన్నిహిత్యం మరోసారి స్పష్టంగా కనిపించింది. ఇది కేవలం టీడీపీ-బీజేపీ రాజకీయ బంధం మాత్రమే కాదని, ప్రధాని మోదీకి, నారా కుటుంబానికి మధ్య బలమైన వ్యక్తిగత అనుబంధం ఉందని ఈ సంఘటన నిరూపిస్తోందని టీడీపీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రధాని మోదీ, నారా లోకేష్ మధ్య మొదటి నుంచి ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో అనేక సందర్భాల్లో లోకేష్ పనితీరును, నాయకత్వ లక్షణాలను ప్రధాని బహిరంగంగానే ప్రశంసించారు. ఎన్నికల సమయంలో కూటమి సభల నిర్వహణ బాధ్యతలను లోకేష్ సమర్థంగా నిర్వర్తించడాన్ని మోదీ గుర్తించి



అభినందించారు. అంతకుముందు కూడా విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను విజయవంతం చేసినందుకు లోకేష్‌ను కొనియాడారు. “గతసారి చూసినప్పటి కంటే బరువు తగ్గావు లోకేష్” అంటూ ఒక సభలో ప్రధాని వ్యాఖ్యానించడం వారి మధ్య ఉన్న చనువుకు నిదర్శనం. ఈ అనుబంధంతోనే గతంలో నారా లోకేష్‌ను కుటుంబసమేతంగా ఢిల్లీలోని తన నివాసానికి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ఆహ్వానించారు. లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌తో దాదాపు రెండు గంటల పాటు గడిపారు. ఆ భేటీలో దేవాన్ష్‌ను ఒడిలో కూర్చోబెట్టుకుని ప్రధాని ఆప్యాయంగా మాట్లాడారు. లోకేష్ తన పాదయాత్ర విశేషాలతో రూపొందించిన ‘యువగళం’ కాఫీ టేబుల్ బుక్‌ను ప్రధాని చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. తాను గురువుగా భావించే మోదీ మార్గదర్శకత్వంలోనే ముందుకు సాగుతానని లోకేష్ పలు సందర్భాల్లో చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో ‘డబుల్ ఇంజన్ సర్కార్’ వేగంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ఈ బంధం కీలకంగా మారుతోంది.

# హయత్ నగర్ 1 డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా ఎం చంద్రయ్య- సెక్రటరీగా డి. వెంకటేష్ ఎన్నిక

## - ఆర్టిసి కార్మికుల సమస్యలపై సమన్వయంతో పని చేస్తాం.





**హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి** హయత్ నగర్ 1 డిపో లో ఎం ప్లాయిస్ యూ నియన్ డిపో కమిటీ ఎన్నుకోవడం జరిగి ంది 1డిపో ఎంప్లాయిస్ యూ నియన్ అధ్యక్షునిగా ఎం చంద్రయ్య, సెక్రటరీగా డి వెంక టేష్, ట్రెజరర్ గా వినీత్ రెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి రీజినల్ అధ్యక్షుడు ఆమనగంటి వెంకన్న, కృష్ణ, యాదయ్య, చక్రపాణి,రాజు, కేజే కుమార్, బాలరాజు, పిఎస్ రావు,వినీత్ రెడ్డి, రమేష్, కెవి రావు, సత్యం, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సెక్రటరీ ట్రెజరర్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు అనునిత్యం ఆర్టీసీ కార్మికుల సమస్యలపై కార్మికులను ఏకం చేస్తూ పోరాడుతామని తెలిపారు

# తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తోంది: కూరెల్లి నాగరాజు గౌడ్




సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 10 ...తెలంగాణకు ప్రధాని నరేంద్ర మోడీ నిధులు ఎంత ఇచ్చారనే విషయంపై బీజేపీ నాయకులు కేంద్ర మంత్రులు, ఎంపీ లు ఎమ్మెల్యే లు తెలంగాణ ప్రజలకు స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ యువజన విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెల్లి నాగరాజు గౌడ్ డిమాండ్ చేశారు. లాలాపేటలో మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణకి ఏమి చేశాడని ఆదివారం హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారని ఆరోపించారు. ఇది వరకు ఇదే పరేడ్ గ్రౌండ్లో సభ పెట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ మళ్ళీ ఇప్పుడు బహిరంగ సభ ఏర్పాటు చేసి ఊక దంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం తప్ప తెలంగాణకు చేసేది ఏమి లేదని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తామని ఆశపడుతున్న ప్రధానికి ఇంకో 100 సంవత్సరాలు అయినా నరేంద్ర మోదీ కోరిక నెరవేరదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. పక్క రాష్ట్రాలకు భారీగా నిధులు కేటాయిస్తూ తెలంగాణ అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్ రాష్ట్రంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కేంద్రం, తెలంగాణకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అందించిన నిధులపై బీజేపీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# మానవత్వం చాటుకున్న పెంచాల మధు



వార్త మిర్రర్, మందమర్రి మే 10:

మండలం లోని పొన్నారం గ్రామ పంచాయతీ సర్పంచ్ పెంచాల మధు ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన వేల్పుల నర్సమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం, నగదును అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెంచాల మధు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం కావడంతో తన వంతుగా బాధిత కుటుంబానికి అండగా నిలిచానని ఆయన స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిలో, ప్రజల కష్టసుఖాల్లో ముందుంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో పెంచాల రాయలింగు, నీలం ఆనంద్, సుర్మిల శీను, పెంచాల రాజు ,దుర్గం రాజేందర్ ,ఈద లింగయ్య లు పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు.....



చందా నగర్ వార్త మిర్రర్ : హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవం పురస్కరించుకొని పలువురు మహిళ మాతృ మూర్తులకు ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా మహిళ మూర్తులకు శాలువాతో సన్మానించి స్వీట్ ప్యాకెట్లను అందచేశారు. మాతృ దినోత్సవం పురస్కరించుకొని మాతృ మూర్తులను సన్మానించుకోవడం ఏంతో ఆనందంగా ఉందని కొండ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు...



మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీకాకుళం రాజశ్యామల డాన్స్ అకాడమీ నాట్య గురువులు శ్రీ లీల కృష్ణ రెడ్డి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన లో వినాయక కౌతం, శ్రీ విఘ్న రాజాం భజే, దుర్గ తరంగం, అయిగిరినందిని, వన్దే వసుదేవం, బాలకనకమయ, అన్నమాచార్య కీర్తనలు, శ్రీనివాస కళ్యాణం, ప్రహల్లాద పట్టాభిషేకం మొదలైన అంశాలనుం హారిక, హర్షిత, జ్యోస్నా, రితిక, సాహితి, హర్షిత,ముక్త, శరణ్య, చైత్ర సాయి పూజిత, సౌజన్య , ఈక్షిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# అతిధుల బంధుమిత్రుల కోలాహలం మధ్య ఘనంగా రాపర్తి హన్సిక- క్రీత్యాల ఓణీల మహోత్సవ వేడుక

**- చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి - మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్-మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**

**- వేడుకకు హాజరైన తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు- పలు విద్యాసంస్థల అధిపతులు- పలు పార్టీల నాయకులు**

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

ఎల్ బి నగర్ నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ లో సంస్థాన్ నారాయణపురం గౌడ సంఘం నాయకులు రాపర్తి బుచ్చయ్య గౌడ్- రాములమ్మ ద్వితీయ కుమారుడు స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్- ఉషశ్రీ దంపతుల కుమార్తెలు రాపర్తి సాన్విక- రాపర్తి క్రీత్య ల నూతన పట్టు వస్త్ర అలంకరణ( ఓణీల) మహోత్సవ వేడుక ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, పలు విద్యాసంస్థల అధిపతులు, పలు పార్టీల నాయకులు, పలు పత్రికల పాత్రికేయులు, ప్రముఖ వ్యాపారులు హాజరైన చిన్నారులు రాపర్తి హన్సిక గౌడ్- క్రిత్య గౌడ్ లను ఆశీర్వదించారు.

**"వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన"**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి- మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా, గాదరి కిషోర్ కుమార్- నారాయణపూర్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి మాజీ ఎంపీటీసీలు ,జడ్పీటీసీలు తదితరులు హాజరై చిన్నారులు రాపర్తి సాన్విక- క్రీత్య లను ఆశీర్వదించారు.

**"చిన్నారులకు పట్టు వస్త్రాలను అందించి ఆశీర్వదించిన రాపర్తి వారి కుటుంబ సభ్యులు"**



రాపర్తి బుచ్చయ్య గౌడ్-

రాములమ్మ,ప్రముఖ న్యాయవాది జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ రాపర్తి వెంకటేష్ గౌడ్- సౌందర్య, ప్రముఖ వ్యాపారవేత్త రాపర్తి సంతోష్ గౌడ్- సాగరిక, గంగాపురం సరిత- లింగస్వామి వారి కుటుంబ సభ్యులు కార్యక్రమంలో చిన్నారులకు పట్టు వస్త్రాలను అందించి చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి, మాజీ సర్పంచ్ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, మందు గుల బాలకృష్ణ, మోగుదాల శంకరయ్య గౌడ్, రాసాల యాదయ్య సాగర్, తెలంగాణ బిక్షం, వీరమల్ల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, పత్రికా ప్రతినిధులు రాజకీయ పార్టీ నాయకులు తదితరులు రాపర్తి వారి ఓణీల మహోత్సవానికి హాజరయ్యారు

# కంపెటి రాజన్నకు ఘన నివాళులు

**వార్త మిర్రర్, మందమర్రి మే 10:** అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపెటి రాజయ్యకు ఏరియా సిఐటీయు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన రాజయ్య సంస్మరణ సభలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ లు మాట్లాడారు. చంటి పిల్లలున్న మహిళ ఉద్యోగస్తుల కోసం సింగరేణి ఏరియా కార్యాలయాల్లో క్రచ్ ఉండాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు సింగరేణి లో క్రచ్ ఏర్పాటు చేయాలని మొదటిసారిగా పోరాటాలకు రూపకల్పన చేసిన ఘనత దివంగత రాజన్న కు దక్కు తుందన్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అన్ని ఏరియాల్లో పలు దఫాలుగా వినతి పత్రాలు, ఆందోళనలు చేయడం జరిగిందన్నారు. సిఅండ్ఎండీ ను కలిసి క్రచ్ ప్రాముఖ్యతను వివరిస్తూ వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఇటీవల యాజమాన్యం, గెలిచిన సంఘాలపై వచ్చిన ఒత్తిడితో అన్ని జియం ఆఫీసులలో క్రచ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటీవల రెండు క్వార్టర్లను కలిపి ఒక క్వార్టర్ గా మార్చాలని పెద్ద ఎత్తున భూపాలపల్లి లో కార్మిక కుటుంబాలను రాజన్న తన ఉద్యమాలతో కదిలించడం జరిగిందని, కాంట్రాక్టు కార్మికుల వేతనాల విషయంలో పడుతున్న ఇబ్బందులను, పని ప్రదేశాల్లో ఉన్న సమస్యలను ఎప్పటి కప్పుడు యాజమాన్యంతో పోరాడి సాధించిన నాయకుడని ఆయన సేవలను వారు కొనియాడారు. కార్మిక వర్గ ప్రయోజనాల కోసం విశేష కృషిచేసిన రాజన్న సంస్మరణ సభను




సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆఫీస్ బేరర్స్ జడల ప్రవీణ్, దెబ్బటి శ్రీనివాస్, పసునూటి.శ్రీకాంత్, జోరుక వెంకటేష్, నాగవల్లి.శ్రీధర్, బద్రి ఆదర్శ్, చైతన్య రెడ్డి, సయ్యద్ అమీర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కలవల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన సీఎం చంద్రబాబు



పవన్ కల్యాణ్, ఆయన భార్య అనా కొణిదెల సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ ఆరోగ్య పరిస్థితిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడే వరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని పవన్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు సమావేశమై రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై క్లుప్తంగా చర్చించుకున్నట్లు సమాచారం. తన ఆరోగ్యం గురించి తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చంద్రబాబుకు అమరావతిపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదు: విడదల రజిని



పెన్షన్లను కట్ చేశారని ఆరోపించారు. 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇస్తామన్న హామీని కూడా గాలికి వదిలేశారని విమర్శించారు. ఒకవైపు రికార్డు స్థాయిలో అప్పులు చేస్తూ, ఆ నిధులను చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తమ విలాసాల కోసం, ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్ల ప్రయాణాల కోసం వృథా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణాల పేరుతో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోందని, అడుగుకు రూ.18,500 పైనే ఖర్చు చేయడం దేశంలో ఎక్కడా లేని విడ్డూరమని రజిని పేర్కొన్నారు. కేవలం అక్కడ అద్దాల కోసమే రూ.2,500 కోట్లు ఖర్చు చేసే బదులు, ఆ నిధులతో మెడికల్ కాలేజీలు పూర్తి చేయవచ్చని, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించవచ్చని ఆమె సూచించారు. ఆరోగ్యశ్రీకి రూ.4 వేల కోట్ల బకాయిలు పెట్టి సామాన్యుడి వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిపై ప్రశ్నిస్తే అమరావతికి వ్యతిరేకం అంటూ విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని అన్నారు.

# ఉద్యోగులకు సీఎం రేవంత్ వరాలు..



**(మొదటి పేజీ తరువాయి)**

ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో శనివారం జరిగిన సమావేశంలో వారి దీర్ఘకాలిక డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు. ఈ నిర్ణయాలతో సంతృప్తి చెందిన ఉద్యోగ సంఘాలు, మే 5న తలపెట్టిన ధర్నాతో పాటు ఇతర నిరసన కార్యక్రమాలను విరమించుకుంటున్నట్లు ప్రకటించాయి. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో ఉద్యోగుల సేవలను సీఎం ఈ సందర్భంగా అభినందించారు.

జూన్ 1 నాటికి హెల్త్ కార్డులు

ఉద్యోగులందరికీ ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలన్న ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం, జూన్ 1వ తేదీ నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేసి కార్డులు అందజేస్తుందని స్పష్టం చేశారు.

100 రోజుల్లో రూ.6000 కోట్ల బకాయిల చెల్లింపు

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే 100 రోజుల్లో రూ.6,000 కోట్లను విడుదల చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ నిధులను ఏ ప్రాధాన్యతా క్రమంలో ఎవరికి ముందుగా చెల్లించాలనే నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాలకే వదిలివేస్తున్నట్లు ఆయన తెలపడం విశేషం.

పీఆర్సీ నివేదికపై తక్షణ ఆదేశం

ప్రభుత్వ ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వేతన సవరణ (పీఆర్సీ) అంశంపైనా సీఎం స్పష్టత ఇచ్చారు. పీఆర్సీ నివేదికను తక్షణమే ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత కమిషన్‌ను ఆదేశించారు. నివేదిక అందిన వెంటనే జీతాల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, ఇందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 67,760 ఉద్యోగాలను భర్తీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

**రెండు నెలలకోసారి సమావేశం**

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతర సంప్రదింపుల ప్రక్రియను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. ఇకపై ప్రతి రెండు నెలలకోసారి ఉద్యోగ సంఘాలు సమావేశమై, తమ సమస్యలు, ఆందోళనలపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించాలని సూచించారు.

"ఇది ఉద్యోగ స్నేహపూర్వక ప్రభుత్వం, మీ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మాపై ఉంది" అని ఆయన భరోసా ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నెలా



## తార్నాక నుండి ప్రధాని సభకు బయలుదేరిన మహిళ కార్యకర్తలు...

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 10...సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన ప్రధాని మోదీ సభకు తార్నాక నుండి మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ పిలుపుమేరకు మోడీ సభకు వెళ్లే మహిళల కోసం సామాజిక కార్యకర్త, బిజెపి నాయకులు శ్రీరామ్ వెంకటేష్ రెండు బస్ లను ఏర్పాటు చేశాడు. శ్రీరామ్ వేదిత ఆధ్వర్యంలో మహిళ కార్యకర్తలు పెద్ద ఎత్తున సమీకృతమై సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు రావడం సంతోషకరమన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతమైన అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.




## మోడీ సభకు బయలుదేరిన రాయికల్ బీజేపీ నాయకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 10

ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ సభ సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం నుండి స్వచ్ఛందంగా బయలు దేరిన వివిధ గ్రామాల బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు. ఇట్టి కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఆకుల మహేష్, పాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శులు సాయిరాజ్, రవీందర్, ఉపాధ్యక్షులు శ్రీను, మహేష్, కార్యదర్శులు శేఖర్ సబితా, వేణు, దిశ కమిటీ మెంబర్ భిక్కు, బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు రాజశేఖర్, శ్రీరామ్, గంగాధర్, నాగుల రమేష్, వేణు, సాయి, రాజలింగం, బలరాం తదితరులు పాల్గొన్నారు.



## రామారావుపల్లె లో హిందూ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 10

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం హిందూ సమ్మేళన సమితి రామారావుపల్లె శాఖ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కరపత్రం ను హిందూ బంధువులు, హిందూ సమ్మేళన సమితి బాధ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామారావుపల్లెలో పాత హనుమాన్ దేవాలయ ఆవరణలో మంగవవారం పెద్ద హనుమాన్ జయంతి రోజున సాయంత్రం 06.00 గంటల నుండి రాత్రి 09.00 గంటల వరకు గోపూజ, ఆధ్యాత్మిక మహోత్సవం కార్యక్రమం కలదని, ఈ కార్యక్రమానికి ఇంటింటి నుండి ప్రతీ మహిళామూర్తి మంగళహారతులతో రావాలని మంగళహారతులతో వచ్చిన వారికి ఉచితంగా శ్రీగోమాతా విగ్రహాలు అందజేసి వేదపండితులు శ్రీ మునుగోటి సాయిసుధీర్ శర్మ చేత గోపూజ, అనుగ్రహ భాషణం ఉంటుందని, సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం కలదని, ఈ కార్యక్రమాలలో పాల్గొనే వారి యొక్క సకల గ్రహదోషాలు, భూత, ప్రేత, పిశాచాలు, నరదిష్ఠీ తొలగిపోయి సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. ప్రధానవక్త కొంగరి సాయికృష్ణ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్, మహిళా వక్త మాచర్ల స్వప్న న్యాయ సలహాదారుల బౌద్ధిక్ వుంటుందని అన్నారు. మంగళవారం పెద్ద హనుమాన్ జయంతి రోజున అందరు తమ తమ ఇండ్లలో అలుకు చల్లుకుని మహిళలు మంగళహారతులతో రావాలని, వచ్చిన వారందరి అల్పాహారం కలదని హిందూ సమ్మేళన సమితి బాధ్యులు అన్నారు.





## తార్నాక డివిజన్ నుంచి ప్రధాని మోదీ సభకు భారీగా తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్, మే 10:

సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు తార్నాక డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని వినేందుకు యువత, మహిళలు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా సభకు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రధాని మోదీ నాయకత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందన్నారు. తెలంగాణలో బీజేపీకి ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతుందని తెలిపారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. “మోదీ... మోదీ” నినాదాలతో తార్నాక ప్రాంతం మార్మోగిపోయిందని కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల శ్రీనివాస్, సుబ్బారావు, మహేష్, కృష్ణ గౌడ్, వీరన్న, దేవా, అనూష, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా గుంజ రేణుక నియామకంపై మనికేశ్వరి నగర్ లో ఘన సంబరాలు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 10....

తెలంగాణ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా గుంజా రేణుకను రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నియమించడంపై సీతాఫల్‌మండి డివిజన్ మాణిక్యేశ్వరి నగర్ కమాన్ వద్ద వడ్డే ఓబన్న ఉత్సవ కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శి గండికోట కుమార్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆధం సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై గండికోట కుమార్ తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని పాదయాత్రలు చేస్తూ ఒక్కొక్కటిగా తీర్చేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా సీతాఫల్మండి లోని ప్రభుత్వ కళాశాల పనులను వేగవంతం చేసేందుకు ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలవడం జరిగిందన్నారు. కళాశాల పనుల నిమిత్తం 30 కోట్లు నిధులు త్వరలో మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీనిచ్చారు. అనంతరం గండికోట కుమార్ మాట్లాడుతూ వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వడ్డెరలను కేవలం ఓట్ల కోసమే ఉపయోగించుకున్నారని, వారి సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే వడ్డెర కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ బోదాసు నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్, గణేష్, బొంతు వెంకటేష్ పాల్గొన్నారు.

## నందనం గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

### ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని పళ్ళ శేఖర్ రెడ్డి డిమాండ్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం నందనం గ్రామంలోని ఐకేపీ కేంద్రాన్ని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి,రైతులను తేమ పేరుతో,మాచర్ రావడం లేదని 15 రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకపోవడం దారుణమని,ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసిన భువనగిరి మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మి నారాయణ గౌడ్, మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగేల్లి గిరిజ రమేష్ గౌడ్, విఠల్ రెడ్డి, సాంబాంకరి వెంకటేష్ చింతల దేవేందర్ గౌడ్, కొండాపురం శ్రీనివాస్ మోలుగు నాగరాజు, చుక్క పద్మయ్య , ఉపసర్పంచ్ కాసాని శేఖర్ యాదవ్, రాసాల లింగ స్వామి యాదవ్, మధుసూదన్ రెడ్డి, సురేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## అష్టమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

### స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మే 10

ఆదివారం భానువాసరే వైశాఖ మాసం శుక్ల పక్షం అష్టమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం. సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములోఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, ట్రస్టీ గట్టు రాజేందర్, సహాయ కోశాధికారి వడ్ల గట్ట గోపి, సహాయ కార్యదర్శి భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, జనార్దన్, ఎలిమెల్ల సత్యనారాయణ, యాంసాని శంకరయ్య, కావ్యశ్రీ, చంద్ర శేఖర్ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ రక్షణకు అందరూ పాటుపడాలి, ఇతర మతాలను గౌరవించాలి

### మన సంస్కృతి సంప్రదాయాలు ప్రేమిస్తూ భక్తి తో ఆరాధించాలి

### ఎల్లమ్మ తల్లీ విగ్రహ ప్రతిష్ట లో పాల్గొని ప్రత్యేక పూజలు

### జగిత్యాల ఎంఎల్యే ఎమ్మెల్యేసంజయ్ కుమార్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 10

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల లచ్చక్క పేట గ్రామంలో ఎల్లమ్మ తల్లీ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ దయతో పాడి పంటలు, ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. హిందూ ధర్మ రక్షణకు అందరూ పాటుపడాలి. ఇతర మతాలను గౌరవించాలి మన సంస్కృతి సంప్రదాయాలు ప్రేమిస్తూ భక్తి తో ఆరాధించాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికులుగౌడన్న లకు రక్షణగా కాటమయ్య కిట్లను ఎంతో నాణ్యత తో పరిశోధన చేసి అందిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం బీద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం కృషి చేస్తుంది అని, ఉచిత కరెంట్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, రేషన్ కార్డులు పంపిణీ వంటి గొప్ప కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు. ప్రజలందరికీ 5 లక్షల ఇందిరమ్మ బీమా పథకం అమలు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని త్వరలో అమలు చేస్తుందని అన్నారు. జగిత్యాల ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రమ భాస్కర్, శంకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కోల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీదర్, బేతి శంకర్ రెడ్డి, తోట మల్లయ్య, జంగిలి మహేష్, యవుసం గంగాధర్, బిట్ల రమేష్, ఉప సర్పంచ్ మైధం ప్రభాకర్, తోట లక్ష్మణ్,సర్పంచులు, రమేష్, బాపిరాజు, శేఖర్, శ్రీనివాస్, రాధారాజు, శేఖర్, మేకల శేఖర్, వార్డు సభ్యులు ఫోరమ్ నామ్ గౌడ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావుకు ఘనంగా నివాళులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 10

మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్ రావు వర్ధంతి సందర్బంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో జువ్వాడి అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు రత్నాకర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా నియోజకవర్గానికి అయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



## సంస్కారాల సందడిలో మదర్స్ డే మాధాపూర్‌లో ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు

మాదాపూర్ వార్త మిర్రర్ : మాధాపూర్‌లోని స్మార్ట్ పర్ల్స్ ప్రీ స్కూల్‌లో ఆదివారం మదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమ్మర్ క్యాంప్ విద్యార్థులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు నృత్యాలు, పాటలు, వినోదాత్మక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా నిర్వహించిన పాదపూజ కార్యక్రమం తల్లిదండ్రులను భావోద్వేగానికి గురిచేసింది. పిల్లలు తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు తీసుకోవడం అందరినీ కట్టిపడేసింది. భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు పిల్లలకు నేర్పించే ప్రయత్నం అభినందనీయమని తల్లిదండ్రులు ప్రశంసించారు. పల్లేరుమూడి సత్యవతి, పల్లేరుమూడి వరలక్ష్మి, అరుణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాన్యులకు షాక్... ధరలు తగ్గవు... ఇంకా పెరుగుతాయి... అసలు విషయం చెప్పిన అంతర్జాతీయ సంస్థ



ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం ప్రపంచంలోని అందరిపైనా ప్రభావం చూపించబోతున్నాయి. తాజాగా వచ్చిన నివేదికలో, ఇరాన్ యుద్ధం కొనసాగితే ఆహార ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిక వచ్చింది. ప్రపంచ ఆహార ధరల పెరుగుదల, ఇరాన్ ఘర్షణ ప్రభావం ఆహారం, ఎఫ్ఏఓ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్ 2026, గోధుమ ధరల పెరుగుదల, వంటనూనె ధరల పెరుగుదల, చక్కెర ధరల పెరుగుదల వార్తలు ప్రపంచ ఆహార ధరలు మార్చిలో గత సంవత్సరం సెప్టెంబర్ తర్వాత అత్యధిక స్థాయికి చేరాయి. మధ్యప్రాచ్యంలో జరుగుతున్న ఘర్షణ వల్ల ఎనర్జీ ధరలు పెరిగాయి. అదే ప్రభావం ఆహార ధరలపై పడుతోంది అని యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) శుక్రవారం తెలిపినట్టు మనీకంట్రోల్ కథనం ప్రచురించింది. ఆ కథనం ప్రకారం ఎఫ్ఏఓ చీఫ్ ఎకనమిస్ట్ మ్యాక్సిమో టొరెరో మాట్లాడుతూ, ఈ యుద్ధం ప్రారంభం నుంచి ధరలు కొద్దిగా మాత్రమే పెరిగాయని చెప్పారు. ఆయిల్ ధరలు పెరగడం ప్రధాన కారణం. అయితే ప్రపంచవ్యాప్తంగా సీరియల్స్ సరఫరా బాగుండటం వల్ల ఈ పెరుగుదల కొంత తగ్గింది అని అన్నారు. ప్రపంచ ఆహార ధరల పెరుగుదల, ఇరాన్ ఘర్షణ ప్రభావం ఆహారం, ఎఫ్ఏఓ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్ 2026, గోధుమ ధరల పెరుగుదల, వంటనూనె ధరల పెరుగుదల, చక్కెర ధరల పెరుగుదల వార్తలు కానీ ఈ ఘర్షణ 40 రోజులకుపైగా కొనసాగితే, ఇన్‌పుట్ ఖర్చులు ఎక్కువగా ఉంటే రైతులు కొన్ని మార్పులు చేయవచ్చు. వారు తక్కువ ఇన్‌పుట్ వాడవచ్చు. తక్కువ పంటలు వేయవచ్చు లేదా తక్కువ ఫర్టిలైజర్ అవసరం ఉన్న పంటలకు మారవచ్చు అని ఆయన చెప్పారు. ఇలా చేస్తే భవిష్యత్తులో దిగుబడులు తగ్గుతాయి. ఈ సంవత్సరం మిగిలిన కాలం, వచ్చే సంవత్సరం మొత్తం ఆహార సరఫరా, కమోడిటీ ధరలపై దీని ప్రభావం ఉంటుంది అని ఆయన హెచ్చరించారు. ప్రపంచ ఆహార ధరల పెరుగుదల, ఇరాన్ ఘర్షణ ప్రభావం ఆహారం, ఎఫ్ఏఓ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్ 2026, గోధుమ ధరల పెరుగుదల, వంటనూనె ధరల పెరుగుదల, చక్కెర ధరల పెరుగుదల వార్తలు ఎఫ్ఏఓ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్ అనే సూచిక ప్రపంచంలో ట్రేడ్ అయ్యే ఆహార వస్తువుల ధర మార్పులను చూపిస్తుంది. ఇది ఫిబ్రవరి స్థాయితో పోలిస్తే 2.4 శాతం పెరిగింది. గత ఏడాది కంటే 1 శాతం ఎక్కువగా ఉంది. కానీ 2022 మార్చిలో ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పుడు ఉన్న గరిష్ట స్థాయితో పోలిస్తే దాదాపు 20 శాతం తక్కువగా ఉంది. ఫర్టిలైజర్ ఖర్చులు పెరగడం వల్ల రైతులు తక్కువగా పంటలు వేయవచ్చు అనే ఆందోళన ఉంది. సీరియల్ ప్రైస్ ఇండెక్స్ గత నెలతో పోలిస్తే 1.5 శాతం పెరిగింది. యూఎస్‌లో పంటల పరిస్థితి బలహీనంగా ఉండటం, ఆస్ట్రేలియాలో ఫర్టిలైజర్ ఖర్చులు ఎక్కువ కావడం వల్ల గోధుమ ధరలు 4.3 శాతం పెరిగాయి. ప్రపంచ ఆహార ధరల పెరుగుదల, ఇరాన్ ఘర్షణ ప్రభావం ఆహారం, ఎఫ్ఏఓ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్ 2026, గోధుమ ధరల పెరుగుదల, వంటనూనె ధరల పెరుగుదల, చక్కెర ధరల పెరుగుదల వార్తలు గ్లోబల్ మైజ్ ధరలు కొద్దిగా పెరిగాయి. సరఫరా బాగుండటం వల్ల ఫర్టిలైజర్ ఖర్చుల ప్రభావం కొంత తగ్గింది. అలాగే ఎనర్జీ ధరలు పెరగడం వల్ల ఎథనాల్ డిమాండ్ పెరుగుతుందనే అంచనాలు కూడా ప్రభావం చూపించాయి. రైస్ ధరలు 3.0 శాతం తగ్గాయి. కోత సమయం, దిగుమతుల డిమాండ్ తగ్గడం కారణం. వెజిటబుల్ ఆయిల్ ధరలు 5.1 శాతం పెరిగాయి. ఇది వరుసగా మూడో నెల పెరుగుదల. పామ్ ఆయిల్, సోయ్ ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్, రేప్‌సీడ్ ఆయిల్ ధరలు పెరగడం దీనికి కారణం. గ్లోబల్ ఎనర్జీ ధరలు పెరగడం, బయోఫ్యూయల్ డిమాండ్ పెరుగుతుందనే అంచనాలు ప్రభావం చూపించాయి.

# ఎల్ఐసీ ఏజెంట్ మొదలైన జర్నీ... ఇప్పుడు రూ.44 వేల కోట్ల ఆస్తులకు అధిపతి



రిటైర్మెంట్ తర్వాత విజయాన్ని సాధించొచ్చా? ఈయన గురించి తెలుసుకుంటే మీ ఆలోచన పూర్తిగా మారిపోతుంది. ఒక సాధారణ ఇన్సూరెన్స్ ఉద్యోగి నుంచి దేశంలోనే అత్యంత వయసున్న బిలియనీర్‌గా ఎదిగిన వ్యక్తి కథ ఇది. ఎల్ఐసీ ఏజెంట్ సక్సెస్ స్టోరీ, లచ్మన్ దాస్ మిట్టల్ నెట్ వర్త్, సోనాలికా గ్రూప్ ట్రాక్టర్లు, వ్యాపార విజయాలు, ఇండియా బిలియనీర్స్ లిస్ట్, ట్రాక్టర్ ఎగుమతులు చాలామందికి 60 ఏళ్లు అంటే రిటైర్మెంట్, విశ్రాంతి సమయం. పెన్షన్, సేవింగ్స్ మీద జీవనం. కానీ లచ్మన్ దాస్ మిట్టల్ ఆ ఆలోచననే మార్చేశారు. 93 ఏళ్ల వయసులో ఆయన ఫోర్బ్స్ బిలియనేర్స్ లిస్ట్ 2024 లో చోటు సంపాదించారు. దీంతో ఇండియాలో అత్యంత వయసున్న బిలియనీర్‌గా నిలిచారు. ఈ గౌరవం ముందుగా కేషుబ్ మహీంద్రా దగ్గర ఉండేది. ఆయన 2023లో మరణించారు. మిట్టల్ కథలో ప్రత్యేకం ఏమిటంటే, ఆయన బిజినెస్ ప్రయాణం రిటైర్మెంట్ తర్వాత మొదలైందని న్యూస్18 ఇంగ్లీష్ ప్రత్యేక కథనంలో వివరించింది. ఎల్ఐసీ ఏజెంట్ సక్సెస్ స్టోరీ, లచ్మన్ దాస్ మిట్టల్ నెట్ వర్త్, సోనాలికా గ్రూప్ ట్రాక్టర్లు, వ్యాపార విజయాలు, ఇండియా బిలియనీర్స్ లిస్ట్, ట్రాక్టర్ ఎగుమతులు ఇంగ్లీష్ కథనం ప్రకారం 1955లో ఆయన లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో (ా×జ) ఒక సాధారణ ఏజెంట్‌గా పని మొదలుపెట్టారు. ఆ కాలంలో చాలా మంది మధ్యతరగతి భారతీయుల్లా, ఆయన కూడా స్థిరమైన ఉద్యోగం, క్రమశిక్షణతో సేవింగ్స్ మీద ఆధారపడ్డారు. ఆయన కేవలం కష్టపడి పని చేసే వ్యక్తి మాత్రమే కాదు, చదువులో కూడా చాలా తెలివైనవారు. గవర్నమెంట్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, ఉర్దూ, ఇంగ్లీష్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేశారు. ఎంఏ ఇంగ్లీష్‌లో గోల్డ్ మెడల్ కూడా గెలుచుకున్నారు. ఈ విద్యాభ్యాసం ఆయన జీవితానికి క్రమశిక్షణ, స్పష్టమైన ఆలోచన ఇచ్చింది. ఎల్ఐసీ ఏజెంట్ సక్సెస్ స్టోరీ, లచ్మన్ దాస్ మిట్టల్ నెట్ వర్త్, సోనాలికా గ్రూప్ ట్రాక్టర్లు, వ్యాపార విజయాలు, ఇండియా బిలియనీర్స్ లిస్ట్, ట్రాక్టర్ ఎగుమతులు పెద్ద విజయానికి ముందు ఆయన ఒక పెద్ద విఫలాన్ని ఎదుర్కొన్నారు. తన సేవింగ్స్ మొత్తం వ్యవసాయ పరికరాల వ్యాపారంలో పెట్టుబడి పెట్టారు. కానీ ఆ వ్యాపారం విఫలమైంది. దీంతో ఆయన ఆర్థికంగా చాలా నష్టపోయారు. అయినా ఆయన వెనక్కి తగ్గలేదు. మళ్లీ మొదలు పెట్టాలని నిర్ణయించుకున్నారు. చాలామంది 60 ఏళ్ల వయస్సు వచ్చేసరికి ఇక ఉద్యోగ జీవితం పూర్తైంది అనుకుంటారు. కానీ మిట్టల్ మాత్రం 60 ఏళ్ల వయస్సు తర్వాతే వేగం పెంచారు. 1996లో రిటైర్ అయిన తర్వాత, తన సేవింగ్స్‌తో సోనాలికా గ్రూప్ ప్రారంభించారు. ట్రాక్టర్ తయారీపై దృష్టి పెట్టారు. ఇదే ఆయన జీవితంలో టర్నింగ్ పాయింట్ అయింది.

# రైతులకు అలర్ట్.. పీఎం కిసాన్ డబ్బు విడుదల



పీఎం కిసాన్ డబ్బును కేంద్ర ప్రభుత్వం ఊరించి, ఊరించి చివరకు మార్చి 13న 22వ విడత డబ్బును ఇచ్చింది. దాంతో 23వ విడత ఎప్పుడు ఇస్తుందో అని రైతులు ఎదురుచూస్తున్నారు. మరి దీనికి సంబంధించి అప్‌డేట్స్ తెలుసుకుందాం. దేశంలోని అతి పెద్ద పథకాల్లో పీఎం కిసాన్ మాన్ ధన్ యోజన ఒకటి. దీని ద్వారా 9 కోట్ల మందికి పైగా రైతులు ప్రతీ సంవత్సరం రూ.6,000 చొప్పున 3 విడతల్లో పొందుతున్నారు. నిజానికి ఈ రూ.6,000 డబ్బు రైతులకు ఏమాత్రం సరిపోదు. విత్తనాలు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. దాంతో.. ఒక విడతలో రూ.2,000 వస్తే, ఆ డబ్బుతో ఎక్కువ విత్తనాలు, ఎక్కువ ఎరువులు కొనుక్కోవడం కుదరట్లేదు. ఈ సాయాన్ని మరింత పెంచాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటూ.. దేశవ్యాప్తంగా రైతులు కోరుకుంటున్నారు. కానీ కేంద్రం.. ఇప్పటికే ఇస్తున్న మనీ ఒక పెద్ద భారంగా భావిస్తోంది. దేశంలోని అతి పెద్ద పథకాల్లో పీఎం కిసాన్ మాన్ ధన్ యోజన ఒకటి. దీని ద్వారా 9 కోట్ల మందికి పైగా రైతులు ప్రతీ సంవత్సరం రూ.6,000 చొప్పున 3 విడతల్లో పొందుతున్నారు. నిజానికి ఈ రూ.6,000 డబ్బు రైతులకు ఏమాత్రం సరిపోదు. విత్తనాలు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. దాంతో.. ఒక విడతలో రూ.2,000 వస్తే, ఆ డబ్బుతో ఎక్కువ విత్తనాలు, ఎక్కువ ఎరువులు కొనుక్కోవడం కుదరట్లేదు. ఈ సాయాన్ని మరింత పెంచాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటూ.. దేశవ్యాప్తంగా రైతులు కోరుకుంటున్నారు. కానీ కేంద్రం.. ఇప్పటికే ఇస్తున్న మనీ ఒక పెద్ద భారంగా భావిస్తోంది. 2026 మార్చి 13న కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ 22వ విడత డబ్బును విడుదల చేసింది. దేశవ్యాప్తంగా 9 కోట్ల మందికి పైగా రైతులు ఈ డబ్బును పొందారు. వారంతా 23వ విడత డబ్బును ఎప్పుడు విడుదల చేస్తారా అని ఎదురుచూస్తున్నారు. ఐతే.. ఒక అంచనా ప్రకారం.. ఈసారి డబ్బు త్వరగా అకౌంట్లలోకి రాబోతోందని తెలిసింది. ఐతే.. ఈ డబ్బును పొందాలంటే రైతులు తప్పనిసరిగదా ఈ-కేవైసీ పూర్తి చేసి ఉండాలి. అలాగే భూమి ధృవీకరణ అవసరం. లేదంటా ఆ రైతులకు డబ్బులు వచ్చే అవకాశాలు తక్కువే. ఈ విషయంలో కేంద్రం కఠినంగా రూల్స్ అమలుచేస్తోంది. 2026 మార్చి 13న కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ 22వ విడత డబ్బును విడుదల చేసింది. దేశవ్యాప్తంగా 9 కోట్ల మందికి పైగా రైతులు ఈ డబ్బును పొందారు. వారంతా 23వ విడత డబ్బును ఎప్పుడు విడుదల చేస్తారా అని ఎదురుచూస్తున్నారు. ఐతే.. ఒక అంచనా ప్రకారం.. ఈసారి డబ్బు త్వరగా అకౌంట్లలోకి రాబోతోందని తెలిసింది. ఐతే.. ఈ డబ్బును పొందాలంటే రైతులు తప్పనిసరిగదా ఈ-కేవైసీ పూర్తి చేసి ఉండాలి. అలాగే భూమి ధృవీకరణ అవసరం. లేదంటా ఆ రైతులకు డబ్బులు వచ్చే అవకాశాలు తక్కువే. ఈ విషయంలో కేంద్రం కఠినంగా రూల్స్ అమలుచేస్తోంది. మీరు పీఎం కిసాన్ పథకానికి అర్హులో కాదో తెలియాలంటే.. జూఎఆఇఖఅ.ఞ్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌కి వెళ్లి.. "నో యువర్ స్టేటస్" ఆప్షన్ క్లిక్ చేసి, రైతు రిజిస్ట్రేషన్ నంబర్ ఎంటర్ చెయ్యాలి. తర్వాత క్యాప్చా ఎంటర్ చేసి.. మీ స్టేటస్ తెలుసుకోవచ్చు. మీరు "ఎలిజిబుల్" అని ఉంటే.. 23వ విడత డబ్బు మీ అకౌంట్‌లో జమ అవుతుంది. అదే.. "ఎలిజిబుల్ కాదు" అని ఉంటే.. మీరు మరోసారి మీ వివరాలతో దరఖాస్తు చేసుకోవడం మేలు. ఇందుకోసం "న్యూ ఫార్మర్ రిజిస్ట్రేషన్" ఆప్షన్ ఉపయోగించవచ్చు. మీరు పీఎం కిసాన్ పథకానికి అర్హులో కాదో తెలియాలంటే.. జూఎఆఇఖఅ.ఞ్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌కి వెళ్లి.. "నో యువర్ స్టేటస్" ఆప్షన్ క్లిక్ చేసి, రైతు రిజిస్ట్రేషన్ నంబర్ ఎంటర్ చెయ్యాలి. తర్వాత క్యాప్చా ఎంటర్ చేసి.. మీ స్టేటస్ తెలుసుకోవచ్చు. మీరు "ఎలిజిబుల్" అని ఉంటే.. 23వ విడత డబ్బు మీ అకౌంట్‌లో జమ అవుతుంది. అదే.. "ఎలిజిబుల్ కాదు" అని ఉంటే.. మీరు మరోసారి మీ వివరాలతో దరఖాస్తు చేసుకోవడం మేలు. ఇందుకోసం "న్యూ ఫార్మర్ రిజిస్ట్రేషన్" ఆప్షన్ ఉపయోగించవచ్చు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం తెచ్చేటప్పుడు ప్రతీ సంవత్సరం ఒకేసారి రూ.6,000ను ఇచ్చే ప్లాన్ చెయ్యవచ్చు. అలా కాకుండా.. 3 విడతల్లోనే ఇవ్వాలి అనే నిర్ణయం తీసుకోవడం వెనక బలమైన కారణం ఉంది. ఒకేసారి 9 కోట్ల మందికి పైగా రైతులకు మనీ ఇవ్వాలంటే.. కేంద్రం దాదాపు 55 వేల కోట్ల రూపాయల మనీని విడుదల చెయ్యాల్సి ఉంటుంది. అది కేంద్రానికి పెద్ద భారం అవుతుంది. అంత మనీని ఒకేసారి పోగు చేసి ఇవ్వడం కష్టమవుతుంది. అందుకే 3 విడతల్లో ఇస్తోంది.



## కల్వకుర్తి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కురుమూర్తిని కలిసిన సగర సంఘం నేతలు

కల్వకుర్తి: కల్వకుర్తి నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న కురుమూర్తి సగర గారిని అభినందించుటకై సగర సంఘం జిల్లా అధ్యక్షులు గట్టు శీను సాగర్, జిల్లా ముఖ్య సలహాదారులు వావిలాల భీమయ్య సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడకంటి వివేకానంద సగర, జిల్లా ఆర్థిక కార్యదర్శి పడకంటి రాజు సగర, జిల్లా యవజన అధ్యక్షులురాకేష్ సగర ఎస్సై కల్వకుర్తి కురుమూర్తికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి, శుభాభినందనలు తెలిపారు. రాష్ట్ర జిల్లా తాలూకా నాయకులు అందరూ శాలువతో సన్మానించి మెమెంటోను బహూకరించారు. ఈ కార్యక్రమం లో నాగర్ కర్నూల్ పట్టణ ప్రధాన కార్యదర్శి అగు చిలుక రవి సగర, లింగంపల్లి సగర సగర సంఘ కోశాధికారి చేగురి సాయిరాం సగర్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా వీరభద్ర స్వామి ఉత్సవాలు

పాన్ గల్ మండలం మాందాపూర్ గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి, ధ్వజస్తంభం, గండదీపం, ఆలయంలో నూతన శివలింగం ప్రతిష్ట, వీరభద్రస్వామి ఉత్సవాలలో రెండవ రోజు కార్యక్రమాలకు మంత్రి జూపల్లి కృష్ణా రావు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరైయ్యారు. వీరభద్రస్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి జూపల్లి, మేఘారెడ్డి అంతరాష్ట్ర బండలాగుడు పోటీలలో పాల్గొన్న ఎడ్లజట్టును స్వయంగా ప్రారంభించారు. పోటీలు జరుగుతున్న సమయంలో అక్కడికి వచ్చిన రైతులు వడ్ల విక్రయాలలో ఎదుర్కొంటున్న సమస్యలను మాజీ సర్పంచ్ జయరాములు మంత్రి జూపల్లి దృష్టికి తీసుకురాగా.. దానికి ఏ ఇబ్బందులు లేకుండా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు కొందరికి రాలేదని వారికి వచ్చేల చూడాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో జరుగుతున్న ఈ ఉత్సవాలకు దాదాపు రూ.20 లక్షలు విరాళాలు సేకరించారు. దీనికి సహకరించి, ఉధారంగా విరాళాలు అందించినందుకు ఆలయ కమిటీ, గ్రామ ప్రజలకు సర్పంచ్ సుగుణ, వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్, మాజీ సర్పంచ్ జయరాములు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ, ఉపసర్పంచ్ శ్యాం, కాంగ్రెస్ నేతలు హేమవర్ధన్, ఉమేశ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నితా ముకేశ్ అంబానీ కల్చరల్ సెంటర్ మూడో వార్షికోత్సవం..

అంబానీ కుటుంబం నితా ముకేశ్ అంబానీ కల్చరల్ సెంటర్ మూడో వార్షికోత్సవాన్ని శుక్రవారం(ఈరోజు) దేశంలోని ప్రముఖులతో కలిసి ఘనంగా నిర్వహించారు. కేవలం మూడు సంవత్సరాల్లోనే ఎన్ఎంఏసీసీ ఒక కల నుంచి ప్రపంచ ప్రఖ్యాత కేంద్రంగా ఎదిగింది. అంబానీ కుటుంబం నితా ముకేశ్ అంబానీ కల్చరల్ సెంటర్ మూడో వార్షికోత్సవాన్ని శుక్రవారం(ఈరోజు) దేశంలోని ప్రముఖులతో కలిసి ఘనంగా నిర్వహించారు. కేవలం మూడు సంవత్సరాల్లోనే ఎన్ఎంఏసీసీ ఒక కల నుంచి ప్రపంచ ప్రఖ్యాత కేంద్రంగా ఎదిగింది. ఈ వార్షిక వేడుక అంబానీలకు సంస్కృతి ఎల్లప్పుడూ వేడుకల హృదయంలో ఉంటుందనే విషయాన్ని చాటిచెప్పింది. ఎప్పటిలాగే, ఈ సాయంత్రం భారతీయ కళలు మరియు ప్రపంచ సంస్కృతికి అంకితమైన వేడుకగా నిలిచింది. ఫ్యాషన్ పరంగా ఈ వేడుకలో ఇషా అంబానీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె ధరించిన దుస్తులు సంప్రదాయ కళాత్మకత మరియు ఆధునిక శైలిని సమ్మిళితం చేసినవి. ఈ ముఖ్య సందర్భానికి ఇషా అంబానీ అందమైన, రాజసికమైన ఆల్-వైట్ ఎథ్నిక్ దుస్తులను ఎంచుకున్నారు. ఆమె ధరించిన ఐవరీ రంగు పొడవైన, ప్రవహించే కుర్తా చిక్‌న్కారి ఎంబ్రాయిడరీతో అద్భుతంగా అలంకరించబడింది. ఇది భారతీయ హ్యాండ్‌లూమ్ మరియు కళాకారుల వారసత్వానికి ఆమె ఇచ్చే ప్రాధాన్యతను చూపించింది. ఈ దుస్తులు ూా-లైన్ ఆకృతిలో ఉండి, మెడ వద్ద బటన్ డౌన్ డిజైన్‌తో రూపొందించబడ్డాయి. దీనికి సరిపోయే వైడ్-లెగ్ ఐవరీ ట్రౌజర్స్‌ను జతచేసి సంప్రదాయానికి ఆధునిక స్పర్శను జోడించారు.